Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 23 AMARAVATI, TUESDAY, 18th SEPTEMBER, 2018.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 18th September, 2018.

## L. A. BILL No. 23 of 2018

A BILL FURTHER TO AMEND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955, THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965, THE ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY ACT, 2014 AND THE ANDHRA PRADESH METROPOLITAN REGION AND URBAN DEVELOPMENT AUTHORITIES ACT, 2016.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Municipal Corporations, the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Capital Region Development Authority and the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities (Amendment) Act, 2018. Short title and Commencement.

(2) It shall come into force on such date, as the Government may by notification, appoint.

2. In the Municipal Corporations Act, 1955 in Section 455-AA, for the expression "as on 31.12.2014", the expression "as on 31.12.2017" shall be substituted. Amendment of section 455-AA, Act No. II of 1956.

Amendment of section 218-A, Act No.6 of 1965.

3. In the Andhra Pradesh Municipalities Act, 1965, in section 218-A, for the expression "as on 31-12-2014", the expression "31.12.2017" shall be substituted.

Amendment of Section 108-A. Act No.11 of 2014.

4. In the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014, in Section 108-A, for the expression "as on 31st day of December 2014", the expression "as on 31st day of December 2017" shall be substituted.

Insertion of new Section. Act No.5 of 2016.

5. In the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016, after Section 90, the following Section shall be inserted, namely,-

**"Regulation and Penalization of buildings constructed without sanctioned plan.**

**90-A.** (1) It is open to the Vice-Chairman to regularize constructions made without obtaining sanctioned plan subject to fulfilling the following conditions:-

(a) Submission of building plans to the competent authority duly paying all categories of fees and charges.

(b) The construction shall be subject to the condition that all parameters laid down in relevant statutes, Master plan, Zonal Development Plan, Building Bye-Laws, Building Rules and other relevant Government Orders including Andhra Pradesh Fire Service Act, 1999 and the National Building Code are satisfied;

(c) Payment of penalty equivalent to Thirty Three Percent (33%) of the various categories of fees and charges payable by the applicant for obtaining building permission in addition to the regular fee and other charges payable".

(2) Any offence made punishable under this Act in respect of Non-High Rise buildings may be regularized by the Vice- Chairman or any officer authorized by the Vice-Chairman in this behalf to the extent of violations made to the setbacks on each side of each floor except building line up to 10% of the permissible setbacks, on payment of fine equivalent to one hundred percent of the value of the land as fixed by the Registration Department applicable at the time of regularization in respect of violated floor area, subject to the condition that the sanctioned plan has already been obtained in each case".

(3) Notwithstanding anything contained in the Act, in the case of Gram Panchayats falling in the Metropolitan Region or Urban Development Authority areas, the Metropolitan Commissioner or Vice- Chairman may regulate and penalize the construction of buildings, made by the owner, or by an individual as the case may be, unauthorizedly or in deviation of the sanctioned plan as on 31st day of December, 2017 as a onetime measure as per the procedure and by levying such penal amount as may be prescribed and upon payment of such amount, all pending or contemplated proceedings and action of enforcement shall be deemed to have been withdrawn and the competent authority shall issue necessary occupancy Certificate to the owner or the individual as the case may be".

## STATEMENT OF OBJECTS AND REASONS

Andhra Pradesh is experiencing rapid growth of urbanization during the last four years consequent on bifurcation of the state. Further, the State has been making rapid strides in Industrial and Economic Development in the recent past. Further there is increased urbanization due to establishment of Industries, Higher Educational institutions, I T Companies, Service sector units and establishment of Capital city in Amaravati.

In view of the above, the migration to urban areas from villages has increased manifold. There is great spurt in construction activity to meet the increased demand for buildings due to general economic development and migration from rural areas. In this process of development, it is noticed that large number of unauthorized layouts and unauthorized buildings are cropping up in all urban areas.

Government with a view to regulate the unauthorized constructions has come up with a pragmatic solution namely penalization of unauthorized construction and constructions in deviations of the sanctioned plan in order to help the people to bring unauthorized constructions into planning fold and also to remove the threat or fear of demolition. It is an opportunity for the public for their benefit to get their unauthorized constructions regulated. To give effect to the above policy relevant Municipal Laws have been amended by Act No. 9 of 2008 and by Act No.6 of 2016 for this purpose and Statutory Rules have been issued for implementation of Compulsory Disclosure Scheme for penalization and regulation of unauthorizedly constructed buildings and buildings constructed in deviation to the sanctioned plan.

In pursuance of the above 1,43,690 applications have been filed from 01-02-2008 to 31-05-2013 for regulation and penalization of unauthorized constructions and deviations to sanctioned plan of which 1,01,384 applications have been approved and rejecting. 42,306 applications. Similarly 74,748 applications have been filed from 01-06-2013 to 31-12- 2014 for regulation and penalization of unauthorized constructions of which 62,530 applications have been approved and rejecting 4157 applications.

Several steps were initiated in the recent years from 2008 to 2018 to prevent unauthorized constructions by amending Municipal Laws by Act No. 6 of 2008, Act no. 15 of 2013 and Act no. 6 of 2015.

In spite of taking several steps as stated above to prevent and regulate unauthorized construction, it is noticed that large number of unauthorized constructions and deviations to sanctioned plans are made in ULBs. There is need for introduction of Building Penalization Scheme again to regulate and penalize the construction of buildings made unauthorizedly or in deviation of the sanctioned plan as on 31-12-2017, among others, for the following reasons.

(i) Several owners who have constructed buildings unauthorizedly or made deviation to sanctioned plans could not get their buildings regulated and penalized due to lack of awareness about earlier Building Penalization Schemes.

(ii) Previous Building Penalization Schemes enabled several owners to make their buildings comply with fire safety norms and the building owners who could not avail this opportunity and buildings constructed after 01-01-2015 may be permitted to make their buildings comply with fire safety norms.

(iii) To ensure planned development of the ULBs leading to improvement in the quality of life of citizens in urban areas.

(iv) Restoration of parking space in commercial buildings before regulation and penalization of such buildings.

(v) To enable newly constituted Municipalities and Urban Development Authorities to avail the benefit of Building Penalization Scheme.

(vi) To reduce the litigation in several Courts.

(vii) To motivate the owners to construct buildings as per Rules and to avoid recurring penalty on unauthorized constructions which is burdensome.

**Objects of Re-introduction of Building Penalization Scheme**

(i) To penalize each and every building constructed unauthorizedly or in deviation of the sanctioned plan so as to create deterrence against any such practice.

(ii) To bring all the unauthorized constructions in to planning fold and to regulate the development areas.

(iii) To provide an opportunity to the owners of the buildings to regulate and penalize their unauthorized constructions and deviations made to the sanctioned plan

(iv) To provide relief to several persons who have purchased buildings without any knowledge about the building regulations.

The Bill seeks to give effect to the above objects.

**DR. P. NARAYANA**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY
AND URBAN PLANNING & URBAN HOUSING.

## MEMORANDUM REGARDING DELEGATED LAGISLATION

Clause 1(2) and 5 of the Bill authorizes the Government to issue notifications and make rules in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act. All such notifications issued or rules so made, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DR. P. NARAYANA**
**MINISTER FOR MUNICIPALADMINISTRATION & URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING & URBAN HOUSING.**

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Municipal Corporations, the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Capital Region Development Authority and the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities (Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DR. P. NARAYANA**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY
AND URBAN PLANNING & URBAN HOUSING.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
## 2018, సెప్టెంబరు 18వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018లోని 23వ శాసనసభ బిల్లు

**పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 మరియు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016లను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును పురపాలక కార్పొరేషనులు, ఆంధ్రప్రదేశ్ పురపాలికలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల (సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

455ఏఏ పరిచ్ఛేదమునకు సవరణ.
1956లోని IIవ చట్టము.

2. పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 యొక్క 455ఏఏ పరిచ్ఛేదములో "31-12-2014 నాటికి" అను పదబంధమునకు బదులుగా "31-12-2017 నాటికి" అను పదబంధమును ఉంచవలెను.

218ఏ పరిచ్ఛేదమునకు సవరణ.
1965లోని 6వ చట్టము.

3. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 యొక్క 218-ఏ పరిచ్ఛేదములో "31-12-2014 నాటికి" అను పదబంధమునకు బదులుగా "31-12-2017 నాటికి" అను పదబంధమును ఉంచవలెను.

108ఏ పరిచ్ఛేదమునకు సవరణ.
2014లోని 11వ చట్టము.

4. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 యొక్క 108ఏ పరిచ్ఛేదములో, "2014, డిశెంబరు 31వ తేదీ నాటికి" అను పదబంధమునకు బదులుగా "2017, డిశెంబరు 31వ తేదీ నాటికి" అను పదబంధమును ఉంచవలెను.

కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.
2016లోని 5వ చట్టము.

5. ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016 యొక్క 90వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

మంజూరైన ప్లాను లేకుండా నిర్మించబడిన భవనముల క్రమబద్ధీకరణ మరియు జరిమానా విధింపు.

90-ఏ. (1) మంజూరైన ప్లాను లేకుండా చేయబడిన నిర్మాణములను, ఈ క్రింది షరతులను పాటించడానికి లోబడి క్రమబద్ధము చేయుటకు వైస్-ఛైర్మన్‌కు స్వేచ్ఛ ఉండును:-

(ఎ) అన్ని రకముల ఫీజులు మరియు ఛార్జీలను తగురీతిగా చెల్లిస్తూ సమర్థ ప్రాధికారికి భవన ప్లానులను సమర్పించుట.

(బి) ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల చట్టము, 1999 మరియు జాతీయ భవన కోడ్‌ను అనుసరించుటతో పాటు సంబంధిత శాసనములు, మాస్టరు ప్లాను, జోనలు అభివృద్ధి ప్లాను, భవన ఉప-నిబంధనావళి, భవన నియమములు మరియు ఇతర సంబంధిత ప్రభుత్వ ఇతర ఉత్తరువులలో నిబంధించబడిన అన్ని ప్రమాణముల షరతులను పాటించుటకు లోబడిన నిర్మాణము.

(సి) చెల్లించదగు రెగ్యులరు ఫీజు మరియు ఇతర ఛార్జీలకు అదనంగా భవన అనుమతిని పొందడానికి దరఖాస్తుదారు చెల్లించదగు వివిధ రకముల ఫీజులు మరియు ఛార్జీల యొక్క మొత్తములో ముప్పైమూడు శాతము (33%)నకు సమానమైన పెనాల్టీ చెల్లింపు.

(2) ఈ చట్టము క్రింద శిక్షించబడదగు ఏదేని అపరాధము ఎత్తు అంతగాలేని భవనములను వైస్-ఛైర్మనుచే లేదా ఈ విషయములో ఆయనచే ప్రాధికారము ఈయబడిన ఎవరేని అధికారిచే బిల్డింగు లైను మినహా ప్రతి అంతస్థు యొక్క ప్రతి వైపు సెట్ బ్యాక్‌ల విషయంలో జరిగిన ఉల్లంఘనల మేరకు, ప్రతి సందర్భములోను మంజూరైన ప్లానును ఇదివరకే పొందవలసి ఉండునట్టి షరతుకు లోబడి, ఉల్లంఘన జరిగిన అంతస్థు వైశాల్యం విషయంలో, క్రమబద్ధీకరణ సమయమున వర్తించదగునట్లుగా రిజిస్ట్రీకరణ శాఖచే స్థిరీకరించబడిన విధముగా భూమి విలువలో నూరు శాతానికి సమానమైన జరిమానా చెల్లింపుపై, అనుమతించదగు సెట్ బ్యాక్‌ల ఉల్లంఘనలో 10 శాతము వరకు, క్రమబద్ధీకరించబడ వచ్చును".

(3) ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికిని, మహానగర ప్రాంతము లేదా పట్టణాభివృద్ధి ప్రాంతములోనికి వచ్చు గ్రామ పంచాయతీల విషయంలో, 2017, డిసెంబరు 31వ తేదీ నాటికి అనధీకృతంగాను లేదా మంజూరైన ప్లానును తప్పించి యజమాని లేదా సందర్భానుసారం ఒక వ్యక్తిచే చేయబడినట్టి భవనముల నిర్మాణమును మహానగర కమీషనరు లేదా వైస్-ఛైర్మను క్రమబద్ధీకరించి జరిమానా విధించవచ్చును. విహితపరచబడునట్టి జరిమానా మొత్తమును విధించుట ద్వారాను మరియు ప్రక్రియను అనుసరించి ఒకే పర్యాయము జరిగే ప్రక్రియగాను మరియు అట్టి మొత్తము చెల్లించబడిన మీదట పెండింగులో ఉన్న లేదా ప్రారంభించదలచిన ప్రొసీడింగులు మరియు అమలు చర్య ఉపసంహరించుకొనబడినట్లుగా భావించబడవలెను. అందుమీదట సమర్థ ప్రాధికారి సదరు యజమానికి లేదా సందర్భానుసారం వ్యక్తికి అవసరమైన స్వాధీనత ధ్రువపత్రమును జారీ చేయవలెను.

.. .. .. .. .. .. .. ..

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్ర పునర్విభజన పర్యవసానంగా ఆంధ్రప్రదేశ్ గత నాలుగు సంవత్సరాల కాలంలో పట్టణీకరణలో వేగవంతమైన అభివృద్ధిని చవిచూసింది. తదుపరి, రాష్ట్రం ఇటీవల కాలంలో పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధిలో వేగవంతమైన బాటలు వేసింది. అంతేకాకుండా, అమరావతిలో పరిశ్రమలు, ఉన్నత విద్యా కేంద్రాలు, ఐటి కంపెనీలు, సేవారంగ యూనిట్లు ఏర్పాటు మరియు రాజధాని నగరస్థాపన కారణంగా పట్టణీకరణ బాగా పెరిగింది.

పర్యవసానంగా, గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు ముమ్మరంగా పెరిగాయి. సాధారణ ఆర్థికాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల నుండి వలస కారణంగా భవనముల కొరకు పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి నిర్మాణ కార్యకలాపంలో గణనీయంగా పెరుగుదల ఏర్పడింది. ఈ అభివృద్ధి ప్రక్రియలో అన్ని పట్టణ ప్రాంతాలలోను అనేక అనధికార లే అవుట్లు, అనధికార భవన నిర్మాణాలు విస్తారంగా పెరిగినట్లు గమనించడమైనది.

ప్రభుత్వం, అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో, ఎదురయ్యే సమస్యలను ఆచరణీయంగా పరిష్కరించుటకు ముందుకు వచ్చింది. అవేవనగా, అనధికార నిర్మాణాలను ప్రణాళికా పరిధిలోకి తీసుకొనరావడానికి మరియు కూల్చివేయబడుతాయన్న ఆందోళన లేదా భయాన్ని తొలగించుటకై ప్రజలకు సహాయం చేసే ఉద్దేశంతో అనధికార నిర్మాణములు మరియు మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేని భవన నిర్మాణాలపై జరిమానాలను విధించటం; ప్రజలు తమ యొక్క అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకొనుటకు వారి ప్రయోజనార్థం వారికి ఇదొక అవకాశం. పైన పేర్కొన్న విధానాన్ని అమలుపరచుటకై ఇందు నిమిత్తం, సంబంధిత పురపాలక శాసనములను 2008లోని 9వ చట్టము మరియు 2016లోని 6వ చట్టము ద్వారా సవరణ చేయడమైనది మరియు అనధికారికంగా నిర్మించిన భవనములకు, మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా నిర్మించిన భవనములకు జరిమానా విధించి, క్రమబద్ధీకరించుటకై నిర్బంధ వెల్లడి పథకమును అమలుచేయుట కొరకు శాసనపరమైన నియమములను జారీ చేయడమైనది.

పై వాటిని పురస్కరించుకొని, అనధికార నిర్మాణములను, మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేని నిర్మాణములను క్రమబద్ధీకరించుట మరియు జరిమానా విధించునిమిత్తము 1-2-2008 నుండి 31-5-2013 వరకు 1,43,690 దరఖాస్తులను దాఖలు చేయడమైనది. వీటిలో 1,01,384 దరఖాస్తులను ఆమోదించడమైనది. కాగా, 42,306 దరఖాస్తులను తిరస్కరించడమైనది. అదేవిధంగా అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించి జరిమానా విధించుటకై 1-6-2013 నుండి 31-12-2014 వరకు 74,748 దరఖాస్తులు దాఖలయ్యాయి. వాటిలో 62,530 దరఖాస్తులను ఆమోదించడమైనది. 4,157 దరఖాస్తులను తిరస్కరించడమైనది.

2008లోని 6వ చట్టము, 2013లోని 15వ చట్టము మరియు 2015లోని 6వ చట్టము ద్వారా పురపాలక శాసనమును సవరణ చేస్తూ అనధికార నిర్మాణములను నివారించుటకై 2008 నుండి 2018 వరకు గల ఇటీవలి సంవత్సరాలలో అనేక చర్యలను ప్రారంభించడమైనది.

అనధికార నిర్మాణాలను నివారించడం కోసం పైన పేర్కొన్న విధంగా అనేక చర్యలు తీసుకున్నప్పటికి, అనధికార నిర్మాణాలు, మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేని నిర్మాణాలు ఎన్నెన్నో యు.ఎల్.బి.లలో జరుగుతున్నాయని గమనించడమైనది. ఈ క్రింది కారణాలపై, 31-12-2017 తేదీ నాటికి, ఇతరమైన వాటితోపాటు అనధికారికంగా లేదా మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా నిర్మించిన భవన నిర్మాణాలను క్రమబద్ధం చేయుటకు మరియు జరిమానా విధించుటకు భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకమును తిరిగి ప్రవేశ పెట్టుట ఎంతైనా అవసరం:-

(i) మునుపటి భవన నిర్మాణ జరిమానా విధింపు పథకము గురించి అవగాహన లేని కారణంగా అనధికారికంగా లేదా మంజూరైన ప్లానులకు అనుగుణంగా లేకుండా నిర్మించిన భవన నిర్మాణాల సొంతదారులైన అనేకమందికి వారి యొక్క భవనములు క్రమబద్ధీకరించబడుటకు, జరిమానా విధించబడుటకు వీలుకలుగలేదు.

(ii) మునుపటి భవన నిర్మాణ జరిమానా విధింపు పథకములు అనేకమంది సొంతదారులకు వారియొక్క భవనములను అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను పాటిస్తూ క్రమబద్ధీకరించుకొనుటకు వీలు కల్పించింది. ఈ అవకాశమును వినియోగించుకొనలేకపోయిన మరియు 01-01-2015 తర్వాత నిర్మించిన భవనముల సొంతదారులను అగ్నిమాపక భద్రతా ప్రమాణాల పాటింపుతో వారి యొక్క భవనములను క్రమబద్ధీకరించుకొనుటకు అనుమతించవచ్చును.

(iii) పట్టణ ప్రాంతాలలోని పౌరుల జీవన ప్రమాణంలో మెరుగుదలకు దోహదపడే యు.ఎల్.బి.ల యొక్క ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఉండేటట్టు చూడటం.

(iv) అట్టి భవనములను క్రమబద్ధీకరించుటకు, జరిమానా విధించుటకు ముందు వాణిజ్య భవనములలో పార్కింగు స్థలమును పునరుద్ధరించడం.

(v) భవన నిర్మాణములపై జరిమానా విధింపు వథకము యొక్క ప్రయోజనమును వినియోగించుకొనుటకై కొత్తగా ఏర్పాటైన పురపాలికలకు మరియు పట్టణాభివృద్ధి సంస్థలకు వీలుకల్పించడం.

(vi) అనేక న్యాయస్థానములలో వ్యాజ్యములను తగ్గించడం.

(vii) నియమాల ప్రకారం భవనములను నిర్మించుకొనుటకు, అనధికార నిర్మాణాలపై పెనుభారం కాగల ఆవృత జరిమానాను నివారించుటకు భవన సొంతదారులను కార్యోన్ముఖులను చేయడం.

భవన నిర్మాణములపై జరిమానా విధింపు పథకమును తిరిగి ప్రవేశపెట్టుట, దాని లక్ష్యములు,-

(i) ఏదేని అట్టి కార్యకలాపమును అడ్డుకునే ఉద్దేశంతో అనధికారికంగా నిర్మించిన లేదా మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా నిర్మించిన ప్రతియొక భవనమునకు జరిమానా విధించుట.

(ii) అనధికారిక నిర్మాణములన్నింటిని ప్రణాళికాబద్ధమైన పరిధిలోనికి తీసుకొని వచ్చుట మరియు ప్రాంతాల అభివృద్ధిని క్రమబద్ధం చేయుట.

(iii) అనధికార నిర్మాణాలు మరియు మంజూరైన ప్లానుకు అనుగుణంగా లేకుండా చేసిన నిర్మాణాల విషయంలో భవన నిర్మాణ సొంతదారులు వాటిని క్రమబద్ధం చేసుకొనబడుటకు, జరిమానా విధింపబడుటకు వారికి అవకాశం కల్పించడం.

(iv) భవన నిర్మాణ వినియమముల గురించి ఎటువంటి అవగాహన లేకుండా భవనములను కొనుగోలు చేసిన అనేకమంది వ్యక్తులకు ఉపశమనం కలిగించుట.

ఈ బిల్లు, పై లక్ష్యములను సాధించుటకు ఉద్దేశించుచున్నది.

డా॥ పి. నారాయణ,
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక
మరియు పట్టణ గృహనిర్మాణ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) మరియు 5లలో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనలను జారీ చేయుటకు మరియు నియమములను చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారము ఇచ్చుచున్నవి. అట్లు జారీచేసిన అధిసూచనలు లేదా అట్లు చేసిన అన్ని నియమములు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షము నందు ఉంచవలెను. అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోబడి ఉండును.

కాబట్టి ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

డా॥ పి. నారాయణ,
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక
మరియు పట్టణ గృహనిర్మాణ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

పురపాలక కార్పొరేషన్లు, ఆంధ్రప్రదేశ్ పురపాలికలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల (సవరణ) బిల్లు, 2018ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా॥ పి. నారాయణ,
పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి,
పట్టణ మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక
మరియు పట్టణ గృహనిర్మాణ శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.